చదువుల తల్లికి మంత్రి లోకేష్ ఆర్థిక సాయం

- వ్యక్తిగత నిధుల నుంచి ట్యూషన్ ఫీజు అందజేత
- మరోసారి ఉదారతను చాటుకున్న యువనేత



అమరావతి, ఆంధ్రప్రభ: రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రజాదర్బార్ ద్వారా తమ వద్దకు వస్తున్నవారికి అవకాశమున్న మేర చేయూత నిస్తూ, నేనున్నానని భరోసా ఇస్తున్నారు. గుంటూరు జిల్లా మంగళగిరి నియోజక వర్గం చినకాకానికి చెందిన గండికోట కార్తీక ఉజ్బెకిస్థాన్‌లోని తాష్కెంట్ మెడికల్ అకాడమీలో మెడిసిన్ జనరల్ ప్రాక్టీషనర్ (ఫిజిషియన్) 4వ సంవత్సరం చదువు తోంది. గత ప్రభుత్వం విధించిన అడ్డగోలు నిబంధనల కారణంగా కార్తీకకు విదేశీ విద్య ద్వారా ఎటువంటి సాయం అందలేదు. మధ్యతరగతి కుటుంబానికి చెందిన తమబిడ్డ చదువుకు సాయం అందించాల్సిందిగా ఇటీవల కార్తీక తండ్రి శ్రీనివాస రావు ప్రజాదర్బార్‌లో వినతిపత్రం అందించారు. వెంటనే సంబంధిత విద్యార్థిని వివరాలు తెలుసుకోవాల్సిందిగా లోకేష్ వ్యక్తిగత సిబ్బందిని ఆదేశించారు. ఈ ఏడాది ఆగస్టు 14కల్లా కార్తీక 4వ సంవత్సరం ఫీజు చెల్లించి, కళాశాలకు వెళ్లాల్సి ఉంది. విదేశీ విద్య పథకానికి ఇంకా కొత్తగైడ్ లైన్స్ తయారు కాకపోవడంతో ప్రభుత్వం ద్వారా ఆ విద్యార్థినికి నేరుగా సాయం అందించే అవకాశం లేదు. దీంతో మంత్రి లోకేష్ స్పందిస్తూ కార్తీక ట్యూషన్ ఫీజుకు అవసరమైన రూ.1.43 లక్షలను సొంత నిధుల నుంచి సమకూర్చాల్సిందిగా వ్యక్తిగత సిబ్బందిని ఆదేశించారు. ఇందుకు సంబంధించిన చెక్కును మంత్రి లోకేష్ శుక్రవారం సాయంత్రం ఉండ వల్లి నివాసంలో కార్తీకకు అందజేశారు. తొలుత ట్యూషన్ ఫీజు చెల్లించి కళాశాలకు వెళ్లాలని, విదేశీవిద్య పథకానికి నూతన గైడ్ లైన్స్ రూపొందించాక ప్రభుత్వం ద్వా రా సాయం అందించే అంశాన్ని పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. దీంతో మెడిసిన్ విద్యార్థిని కార్తీక ఆనందానికి అవధులేకుండా పోయాయి. నిబంధనలు అంగీకరిం చకపోయినా మనసుంటే మార్గం లేకపోదని మంత్రి లోకేష్ నిరూపించారు.

యువనేత సాయంతో.. మరో గల్ఫ్ బాధితుడికి విముక్తి

దుబాయ్ నుంచి స్వస్థలానికి బాధితుడు వీరేంద్ర

అమరావతి, ఆంధ్రప్రభ: సౌదీ అరేబియాలో దుర్భర జీవితం గడుపు తున్న మరో వ్యక్తిని యువనేత మంత్రి లోకేష్ కాపాడారు. అంబేద్కర్ కోనసీమ జిల్లావాసి వీరేంద్ర శుక్రవారం గల్ఫ్ నుంచి హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయంకు చేరు కున్న వీరేంద్ర కుమార్‌ను చూసి కుటుం బ సభ్యులు, స్నేహితులు ఆనందంలో మునిగి పోయారు. 16 నెలల క్రితం ఉపాధి కోసం ఏజెంట్ ద్వారా వీరేంద్ర దుబాయ్ వెళ్లారు. దుబాయ్‌లో మరో వ్యక్తికి వీరేంద్రను విక్రయించి హైదరాబాద్ ఏజెంట్ జారుకున్నాడు. దీంతో అప్పటి నుంచి ఎడారిలో చిక్కుకుని బాధితుడు నరకం చూశాడు. తనను రక్షించాలని ఏపీ మంత్రి లోకేష్‌ను ట్విట్టర్ ద్వారా వేడుకున్నారు. మంత్రి లోకేష్ చొరవతో బాధితుడు హైదరాబాద్ చేరుకున్నారు. ప్రాణాలతో తిరిగి వస్తానని అనుకోలేదని బాధితుడు వీరేంద్ర తెలిపారు. నకిలీ ఏజెంట్ చేతిలో మోసపోయానంటూ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం ఇసుకపూడి వాసి వీరేంద్ర కుమార్ ఈనెల 19న ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. ఖతర్‌లో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి, ఎడారిలో ఒంటెల మధ్య తనను పడేశారని వీరేంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ బతకలేకపోతున్నానని వీరేంద్ర వీడియో పోస్ట్ చేయగా మంత్రి లోకేష్ స్పందించారు. ధైర్యంగా ఉండాలని, స్వస్థలానికి తిరిగి తీసుకొచ్చే బాధ్యత తనదని భరోసా ఇచ్చారు. వెంటనే ఎన్ఆర్ఐ తెలుగుదేశం విభాగాన్ని మంత్రి అప్రమత్తం చేశారు. తాను ఉపాధి కోసం హైదరాబాద్ ఏజెంట్‌కు లక్షా 70 వేల రూపాయలు చెల్లించానని బాధితుడు వీరేంద్ర తెలిపారు. తనను దుబాయ్‌లో మరో ఏజెంట్‌కు విక్రయించి జారుకున్నాడని తెలిపారు. తనను రక్షించిన మంత్రి లోకేష్‌కు, తెలుగుదేశం ఎన్నారై విభాగానికి జీవితాంతం రుణపడి ఉంటానంటూ వీరేంద్ర కృతజ్ఞతలు తెలిపారు. ఇక తిరిగి ఏపీకి రాలేమోనని అనుకున్నానని, మంత్రి లోకేష్ సాయంతో ప్రాణాలతో తిరిగొచ్చానంటూ హర్షం వ్యక్తం చేశారు.

పాఠశాలల్లో పగడ్బందీగా ప్రహరీ క్లబ్‌లు

అమరావతి, ఆంధ్రప్రభ: పాఠశాలల్లో డ్రగ్స్ వినియోగం, వాడకాన్ని నిషేధించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రహరీ క్లబ్‌లను పగడ్బందీగా నిర్వహించాలని పాఠశాల విద్య శాఖ డైరెక్టర్ వి. విజయరామరాజు జిల్లా మండల విద్యాశాఖాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆరు నుంచి 12 తరగతుల విద్యార్థులున్న అన్ని పాఠశాలల్లో నిఘా పెట్టాలన్నారు. క్లబ్‌లోని సభ్యులందరినీ అప్రమత్తంగా ఉండేలా చైతన్యపరచాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగ 6 నుంచి 12 తరగతుల విద్యార్థులున్న అన్ని పాఠశాలల హెచ్ఎమ్‌లకు ప్రహరీ క్లబ్‌ల నిర్వహణపై పలు సూచనలు చేయాలన్నారు. పాఠశాలల ప్రాంతాలలో డ్రగ్స్, మత్తు పదార్థాల అక్రమ రవాణా కార్యకలాపాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పాఠశాలల్లో డ్రగ్స్ వినియోగంపై సమాచారమున్న, ప్రహరీ క్లబ్ నిర్వహణ వివరాలకు నోడల్ ఆఫీసర్ వి. విజయ దుర్గ - 9866571213 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని డైరెక్టర్ విజయ రామరాజు సూచించారు.

శాసనమండలి ఎన్నికల ఓటరు నమోదుకు ఈసీ ప్రకటన

అమరావతి, ఆంధ్రప్రభ: రాష్ట్రంలోని తూర్పు- పశ్చిమ గోదావరి జిల్లా ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి తాజా ఓటర్ల జాబితా రూపకల్పనకు ఎన్నికల సంఘం ప్రకటన జారీ చేసింది. ఈసీ ఆదేశాలమేరకు 2024 నవంబరు 1 నాటికి జాబితా రూపొందించేలా షెడ్యూలు విడుదల చేయాలని నిర్ణయించినట్టు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వివేక్ యాదవ్ తెలిపారు. ఈ నెల 29న ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించి ఓటర్ల రిజిస్ట్రేషన్‌కు ఈసీ.. నోటీసు విడుదల చేయనుంది. శ్రీకాకుళం-విజయనగరం-విశాఖ ఉపాధ్యాయ నియోజకవర్గానికి, కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గం ఓటర్ల జాబితాలో పేర్ల నమోదుకు 2024 సెప్టెంబరు 30న ఎన్నికల సంఘం నోటీసు జారీ చేయనుంది. 2024 డిసెంబరు 30 నాటికి తుది ఓటర్ల జాబితా రూపొందిస్తామని సీఈవో కార్యాలయం ప్రకటనలో పేర్కొంది. ఎమ్మెల్సీలు ఇళ్ల వెంకటేశ్వరరావు, కేఎస్ లక్ష్మణ రావు, పాకలపాటి రఘువర్మ పదవీకాలం 2025 మార్చి 29తో పూర్తి అవుతుందని ఈసీ ప్రకటనలో వెల్లడించింది.

షిర్డీ-కాకినాడ రైలులో దోపిడీ

- మూడు బోగీల్లో దోపిడీ దొంగల హల్‌చల్
- మహారాష్ట్ర లాతూర్ రోడ్డులో ఘటన
- 30 లక్షల సొత్తు చోరీ

హైదరాబాద్, ఆంధ్రప్రభ: షిర్డీ నుంచి కాకినాడ వస్తున్న రైలులో దోపిడీ దొంగలు భీభత్సం సృష్టించారు. గురువారం అర్ధరాత్రి జరిగిన ఈ ఘటనలో మూడు బోగీలను లక్ష్యంగా చేసుకుని దుండగులు దోపిడీకి పాల్పడ్డారు. ప్రయా ణీకులు నిద్రమత్తులో ఉండగా లగేజీ దోచుకొని వెళ్లిపోయారు. మహారాష్ట్ర లాతూ రు రోడ్ సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది. దాదాపు 30 మంది ప్రయా ణీకుల లగేజీని దుండగులు ఎత్తుకెళ్లినట్లు ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఇందు లో భారీ ఎత్తున బంగారంతోపాటు ఇతర వస్తువులు ఉన్నాయి. వీటి విలువ సుమా రు రూ.30లక్షల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నారు. దోపిడీ అనంతరం దొంగలు బీదర్‌కు ముందున్న వర్లీ స్టేషన్‌లో దిగిపోయినట్లు ప్రయాణికులు గుర్తించారు. దీంతో బీదర్‌లో రైలును నిలిపివేసి ప్రయాణికులు ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మూడు బోగీల్లోనూ ఆంధ్రప్రదేశ్ కు చెందిన ప్రయాణికులే ఉన్నారు. ఈ ఘటనపై దక్షిణ మధ్య రైల్వే పోలీసులు దర్యాప్తు చేపట్టారు. రైలు సికింద్రాబాద్ చేరుకున్న తరువాత పలువురు ప్రయాణికులు దోపిడీ ఘటనపై రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఖమ్మం రైల్వే స్టేషన్ పీఎస్‌లో మరికొందరు ప్రయాణీకులు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

మడ అడవుల విధ్వంసంపై ఉక్కుపాదం

- మంగ్రూవ్ సెల్ ఏర్పాటు చేసి పటిష్ట రక్షణ
- తీర ప్రాంత పరిరక్షణలో మడ అడవుల పాత్ర కీలకం
- కార్పొరేట్ సంస్థలు మడ అడవుల పరిరక్షణలో భాగస్వాములు కావాలి
- అంతర్జాతీయ మడ అడవుల దినోత్సవంలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

అమరావతి, ఆంధ్రప్రభ: మడ అడవులను విధ్వంసం చేసేవారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొంటామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హెచ్చరించారు. తీర ప్రాంత పరిరక్షణలో మడ అడవుల పాత్ర కీలకమని, మానవ తప్పిదాలు మడ అడవుల పాలిట శాపంగా మారిన తరు ణంగా వీటి పరిరక్షణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని అధికా రులను ఆదేశించారు. మడ అడవుల పరిరక్షణకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. అంతర్జాతీయ మడ అడవుల దినోత్సవం సందర్భంగా శుక్ర వారం సాయంత్రం మంగళగిరిలోని రాష్ట్ర అటవీశాఖ కార్యా లయం అరణ్య భవన్‌లో అటవీశాఖ ఉన్నతాధికా రులతో సమావేశమయ్యారు.

మడ అడవుల రక్షణ, విస్తీర్ణం పెంచేం దుకు తీసుకుం టున్న చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. ''పర్యావరణ పరిరక్షణపై తనకు ఉన్న ప్రత్యేకమైన ఆసక్తే అటవీశాఖ ఎంచుకోవడానికి కారణమ య్యిందని చెప్పారు. పర్యావరణానికి ఎవరు హాని కలిగించినా దానిపై పోరాటం చేస్తూ ఉండేవాడినని తెలిపారు. మడ అడవులు ప్రకృతి ప్రసాదిత వరాలని అన్నారు. తుఫానులు, సునామీల నుంచి తీర ప్రాంతాలను కాపాడడం, వాతావరణ మార్పుల నుంచి ఉపశమనం కల్పించడం వంటి అంశాల్లో మడ అడవుల పాత్ర కీలకమన్నారు. మడ అడవులు జాతుల పరస్పర కదలికల్ని సులభతరం చేస్తాయన్నారు. ఈ అంశాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని సూచించారు. మడ అడవుల నరికివేత, మడ ప్రాంతంలోకి వచ్చి ఆక్వా కల్చర్ చేయడం, పట్టణీకరణ వంటి అంశాలతో మడ అడవులకి ముప్పు పొంచి ఉందని అన్నారు.

పారిశ్రామిక వ్యర్థాలు, ప్లాస్టిక్, ఇతర కాలుష్య కారకాలు కూడా మడ అడవులకు తీవ్ర హాని కలిగిస్తున్నాయని అన్నారు. కొంత మంది కలప కోసం, చేపల వేట కోసం మడ అడవులను నాశనం చేస్తున్నారని అన్నారు. ఈ పరిస్థితుల్లో మడ అడవు లకు చట్టపరమైన రక్షణ అవసరమన్నారు. ఇందుకోసం అను భవం, ఆసక్తి ఉన్న అధికారులతో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలన్నారు. మడ అడవుల విస్తీర్ణం పెంచేందుకు అవసర మైతే కార్పోరేట్ భాగస్వామ్యం తీసుకోవాలని సూచించారు. సీఎస్ఆర్ ఫండ్స్ సేకరించి మడ అడవుల అభివృద్ధి, రక్షణకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

అయిదేళ్లలో 700 హెక్టార్ల విస్తీర్ణమే లక్ష్యం

ప్రస్తుతం రాష్ట్రంలో 405 చ.కి.మీ. మేర మడ అడవులు ఉన్నాయని పవన్ కల్యాణ్ తెలిపారు. ప్రభుత్వ రెవెన్యూ భూముల్లో మరో 100 చ.కి.మీ. మేర మడ విస్తరించిం దన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం 'మంగ్రూవ్ ఇనీషియేటివ్ ఫర్ షోర్ లైన్ హబీ టెట్స్ అండ్ టాంజిబుల్ ఇన్కమ్స్ (మిస్టీ)' ద్వారా రాబోయే అయిదేళ్లలో 700 హెక్టార్లలో మడ అడవుల విస్తీర్ణాన్ని పెంచాలని లక్ష్యంగాపెట్టుకున్నామని తెలిపారు. ఎకో టూరిజం అభివృద్ధి చేయడం ద్వారా ఆ ప్రాంత ప్రజలకు ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తామన్నారు. మడ అడవుల పరిరక్షణ, అభివృద్ధి, అక్కడి ప్రజల జీవనోపాధుల మెరుగు చేయడం లక్ష్యంగా నిర్దేశించినట్లు తెలిపారు. గత ప్రభుత్వం 110 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఉన్న మడ అడవులు తొలగించి గృహ నిర్మాణానికి కేటాయించిందన్నారు. ఈ వ్యవహారాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ భూముల్లో మడ అడవులు ఉంటే వాటిని అటవీ భూములుగా గుర్తించే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో అటవీశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. అనంతరాము, అటవీశాఖ దళపతి చిరంజీవి చౌదరి, వైల్డ్ లైఫ్ చీఫ్ వార్డెన్ ఎ.కె.నాయక్, అటవీ శాఖ ప్రత్యేక కార్యదర్శి శరవణన్. ఉన్నతాధికారులు శాంతి ప్రియా పాండే, రాహుల్ పాండే, సుమన్, ఆర్పీ కజురియా, రేవతి, శ్రీనివాస రెడ్డి, భరణి, ఎమ్మెస్ స్వామినాథన్ ఫౌండేషన్ ప్రతినిధి రామ సుబ్రమణియం తదితరులు పాల్గొన్నారు.

జనావాసాల్లోకి వచ్చే ఏనుగుల నివారణకు కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులు

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

చిత్తూరు, పార్వతీపురం జిల్లాల్లో ఏనుగులు పంటలను ధ్వంసం చేయడం, జనావాసా ల్లోకి రావడం వల్ల ప్రజల్లో ఆందోళన కలుగుతోందని వాటిరి నిలువరించడానికి కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులు రప్పిస్తానని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అటవీ శాఖ ఉన్నతాధికారులకు తెలిపారు. శుక్రవారం సాయంత్రం అటవీ శాఖ ఉన్నతాధికారులతో అరణ్యభవన్ పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఏనుగుల వల్ల రైతులకు వస్తున్న సమస్యలను పవన్ కళ్యాణ్ ప్రస్తావించారు. చిత్తూరు, పార్వతీపురం జిల్లాల నుంచి రైతులు, ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చారని, ఈ సమస్యపై చర్యలు తీసుకోవాలని అధికారులకు పవన్ కల్యాణ్ సూచిం చారు. పొలాల్లోకి, నివాస ప్రాంతాల్లోకి వచ్చే ఏనుగుల గుంపును తిరిగి అడవుల్లోకి పంపించేందుకు అటవీ శాఖ దగ్గర కుంకీ ఏనుగుల కొరత ఉందని అధికారులు ఉప ముఖ్యమంత్రికి తెలిపారు. కర్ణాటకలో ఉన్న కుంకీ ఏనుగులు కనీసం అయిదు తెచ్చుకోగలిగితే సమస్యను నివారించవచ్చు అని వివరించారు. పవన్ కళ్యాణ్ స్పందిస్తూ కర్ణాటక రాష్ట్ర ప్ర భుత్వంతో కుంకీ ఏనుగుల గురించి చర్చించి మన రాష్ట్రానికి తీసుకు వచ్చేందుకు కృషి చేస్తానన్నారు. వన్య ప్రాణులు రాకుండా విద్యుత్ ఫెన్సింగ్ వేసుకొనే విధానాలు విడిచిపెట్టేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు.

నిర్లక్ష్యానికి విద్యార్థి బలి!

- నెల్లూరు కెఎన్ఆర్ మున్సిపల్ పాఠశాలలో సన్‌సైడ్ శ్లాబ్ కూలడంతో ఘటన
- సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, విద్యాశాఖ అధికారులు
- అంబులెన్స్‌ను అడ్డుకున్న విద్యార్థి సంఘాలు
- రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రభుత్వం

నెల్లూరు(దర్గామిట్ట), ప్రభ న్యూస్: నెల్లూరు నగరంలోని బీవీనగర్ కెఎన్ఆర్ మున్సిపల్ పాఠశాలలో విషాదం చోటు చేసుకుంది. పాఠశాలలో ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న బిల్డింగ్ సన్‌సైడ్ శ్లాబ్ కూలి 9వ తరగతి చదువుతున్న విద్యార్థి కొత్తపాళెం గురు మహేంద్ర (14) మృతి చెందాడు. సాయంత్రం 4 గంటల సమయంలో పాఠశాల విడిచిన అనంతరం ఆడుకునేందు కు వెళ్ళగా ఈ సంఘటన చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. వివరాలోకి వెళితే...వెంకటగిరిలో రైతు కుటుంబానికి చెందిన గురవయ్య దంపతులు నెల్లూరు నగరానికి కూలి పనుల నిమిత్తం నాలుగేళ్ళ క్రితం వలస వచ్చారు. తమ కుమారుడు గురుమహేంద్రను కెఎన్ఆర్ పాఠశాలలో చేర్చి చదివిస్తున్నారు. వనంతోపు సెంటర్ నందు నివాసముంటూ జీవనం సాగిస్తున్న గురవయ్య ఓ అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం పాఠశా లకు వెళ్ళిన విద్యార్థి సాయంత్రం పాఠశాల వదిలిన అనంతరం స్కూల్ ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న భవనం వద్దకు వెళ్ళగా పూతపనులు కాని అసంపూర్తిగా ఉన్న సన్‌సైడ్ ఉన్నపళంగా విద్యార్థి మహేంద్రపై పడిపోవడంతో బాలుడు అక్కడికక్కడే మృతి చెందినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. విషయం తెలుసుకున్న స్కూల్ యాజమాన్యం పోలీ సులకు, విద్యాశాఖ అధికారులకు సమా చారం అందించడంతో అధికారులు సంఘ టనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం: మంత్రి నారాయణ

నెల్లూరు నగరంలో చోటు చేసుకున్న విషాద ఘటనపై మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మున్సిపల్ కమీషనర్ సూర్య తేజను ఫోన్‌ద్వారా వివరాలు తెలుసుకున్న ఆయన మహేంద్ర కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రభు త్వం నుండి ఇప్పటికే మహేంద్ర కుటుం బానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటిం చినట్లు మంత్రి వెల్లడించారు. విద్యార్థి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని పేర్కొన్నారు.

విద్యార్థి సంఘాల ఆందోళన

కెఎన్ఆర్ పాఠశాలలో జరిగిన దుర్ఘట నను తెలుసుకున్న విద్యార్థి సంఘాల నాయకులు పాఠశాల ఎదుట పెద్దఎత్తున చేరుకుని నిరసన కార్యక్రమం చేపట్టారు. విద్యార్థి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలిస్తున్న అంబులెన్స్ వాహనాన్ని అడ్డుకోవడంతో పోలీసులకు, విద్యార్థి సంఘాల నాయకులకు మధ్య స్వల్ప వివాదం చోటు చేసుకుంది. విద్యార్థి మృతిపై ఉన్నత స్థాయి విచారణ చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నిరసన చేపట్టడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

విద్యార్థి మృతి కలచి వేసింది

విద్యా శాఖ మంత్రి లోకేష్

అమరావతి, ఆంధ్రప్రభ: నెల్లూరులోని కెఎన్ఆర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థి మృతిపై తతని తీవ్రంగా కలచి వేసిందని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నెల్లూరులోని కేఎన్ఆర్ ప్రభుత్వ పాఠశాలలో నిర్మాణంలో ఉన్న గోడ కూలి 9వ తరగతి విద్యార్థి గురు మహేంద్ర మృతి చెందడంపై లోకేష్ స్పందించారు. భవిష్యత్‌లో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. నాడు-నేడు పనులు జరుగుతున్న చోట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా అధికారులకు సూచించారు. మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి రూ.5 లక్షలు ఆర్థిక సాయాన్ని లోకేష్ ప్రకటిరచారు. విద్యార్థి మహేంద్ర మృతి పట్ల పురపాలక శాఖ మంత్రి నారాయణ విచారం వ్యక్తం చేశారు. విద్యార్థి చెందిన సమాచారం తెలుసుకున్న నారాయణ ఘటనపై నెల్లూరు జిల్లా డీఈవోకు విచారణకు ఆదేశించారు. బాధిత కుటుంభానికి ప్రభుత్వం తరపున అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.

వైద్యులపై దాడుల్ని అరికట్టండి

ఐఎంఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోలవరపు ఫణీంద్ర

అమరావతి, ఆంధ్రప్రభ: ప్రాణాలను ఫణంగా పెట్టి వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్లకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రచార ఉద్యమం చేప ట్టనున్నట్లు ఇండియన్ మెడికల్ అసోసియేన్ (ఐఎంఏ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పోలవరపు ఫణీంద్ర తెలిపారు. శుక్రవారం విజయవాడలోని ఐఎంఏ హాల్లో ఆయన మీడియాతో మాట్లాడారు. వైద్యులు, హాస్పిటల్స్‌పై దాడులు క్రమంగా పెరగడం వైద్య రంగంలో అభద్రతాభావాన్ని సృష్టిస్తోందన్నారు. దాడుల్ని నిరోధించే ఉద్దేశంతో కోవిడ్ సమయంలో ఎపిడెమిక్ వ్యాధుల చట్టం 1897 సవరించి మాపై దాడులను అరికట్టే ప్రయత్నం జరిగినప్పటికీ, తర్వాత గాలికి వదిలేశారన్నారు. ప్రస్తుతం 23 రాష్ట్రాల్లో ఇలాంటి చట్టాల శాసన నిర్మాణం జరి గినా, అమలులో యంత్రాంగం చేష్టలుడిగి వుందని, దీనిపై కేంద్ర (పార్లమెంట్) చట్టం చేయాలని డిమాండ్ చేశారు. వైద్యుల సేవల్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వాలు అండగా నిలవాలని కోరారు. ఈ సమావేశంలో డాక్టర్ రెహమాన్, డాక్టర్ దినేష్ రెడ్డి పాల్గొన్నారు.

మంత్రుల పేషీల్లో ప్రత్యేక ఎగ్జిక్యూటివ్‌లు

అమరావతి, ఆంధ్రప్రభ: మంత్రుల పేషీల్లో ఓఎస్డీ, పీఎస్, పీఏ పోస్టులతో పాటు కొత్తగా ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్ పేరుతో కొత్త పోస్టుని ఏర్పాటు చేయనున్నారు. కేబినెట్లోని ప్రతి మంత్రికీ ఎంబీఏ చదివిన ఒక ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్‌ను పాలనా వ్యవహారాల్లో సహాయకారిగా నియమించాలని గురువారం జరిగిన మంత్రివర్గం నిర్ణయించింది. ప్రతి పేషీకి 8 మంది చొప్పున సిబ్బందిని మంజూరు చేశారు. ఇందులో ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్ పోస్టు కూడా ఉంది. గతంలో ఈ పదవి లేదు. దీనిని కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ చేస్తారు. ఆయా శాఖలకు సంబంధించిన అంశాలను అధ్యయనం చేసి సూచనలు, సలహాలు ఇవ్వడం కోసం ఈ పోస్టును కొత్తగా సృష్టించారు. మంచివారిని చూసి పేషీల్లో సిబ్బందిగా పెట్టు కోవాలని ముఖ్యమంత్రి సూచించారు.

ఏడేళ్ల బాలికపై లెంగిక దాడి

- ఆసుపత్రిలో బాధితురాలికి పరామర్శ
- పోలీసుల అదుపులో నిందితుడు

కుక్కునూరు, ప్రభన్యూస్: గోదావరిని చూపిస్తా... పప్పులు కొనిపెడతా అని మభ్యపెట్టి ఓ కామోన్మాది ఏడేళ్ల చిన్నారిపై లైంగిక దాడికి పాల్పడ్డ ఘటన ఏలూరు జిల్లా ఏజెన్సీలో కలవరం సృష్టించింది. ఈ ఘాతుక చర్య సమాచారంతో జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి, జిల్లా ఎస్పీ తీవ్రంగా స్పందించారు. ఆస్పత్రిలోని బాధితు రాలిని పరామర్శించారు. నిందితుడిని అరెస్టు చేశారు. ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి.. ఏలూరు జిల్లా కుక్కునూరు మండ లం చెరువు కొమ్ముగూడెం గ్రామం లో ఓ ఏడేళ్ల చిన్నారి తన స్నేహితులతో ఆడుకుం టున్న తరుణంలో ఆమె సమీప బంధువు మడకం వెంకటేష్ (27) గురువారం రాత్రి సుమారు 8.30 గంటల సమ యంలో ఆ పాపను ట్రాక్టర్‌పై ఎక్కించుకుని నీకు గోదావరి చూపిస్తానని చెప్పి సెంటర్ లోని హోటల్ దగ్గర తినుబండారాలు కొనిచ్చాడు. గోదావరి చూపించి తిరిగివస్తూ అమరవరం గిరిజన ప్రాథమిక సహకార మార్కెట్ సొసైటీ-నిత్యావసర వస్తువుల విక్రయశాల ప్రక్కన పాడుపడిన గదిలో అఘాయిత్యానికి పాల్పడ్డాడు. పాప ఎక్కడికి వెళ్లిందని కుటుంబ సభ్యులు గాలించారు. బాధిత చిన్నారి ఏడుస్తూ ఇంటికి చేరింది. ఎందుకు ఏడుస్తున్నావు అని తల్లిదండ్రులు ప్రశ్నించగా వెంకటేష్ మామ నన్ను చికాకు చేసిండు అని చిన్నారి సమాధానం ఇచ్చింది. చిన్నారి దుస్తులపై రక్తపు మరకలు చూసి భయాందోళనకు గురైన తల్లిదండ్రులు వెంకటేష్ కోసం గాలిం చారు. బాధిత బాలికను వైద్యం నిమిత్తం జంగారెడ్డిగూడెం ప్రభుత్వా స్పత్రికి తరలించారు. బీఎన్ఎస్ సెక్షన్ 137 (2), 65(2), 6 పోక్సో యాక్ట్ కింద కేసు అతడిపై కేసు నమోదు చేశారు. అనంతరం నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
జిల్లా స్త్రీ & శిశు సంక్షేమ&సాధికారత అధికారి, చిత్తూరు

ప్రకటన

లేఖ సంఖ్య: 479/దత్త విభాగము/2023 తేది: 20.07.2024

ఈ ఫొటోలో ఉన్న పాప చిత్తూరు, రెడ్డిగుంట వద్దగల శిశు విహార్ నందు ఉంచడమైనది. కావున సంబంధిత తల్లిదండ్రులు దిగువ పాపను గుర్తించుటకు తగిన ఆధారాలతో ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నాటి నుండి 30 రోజులలోగా జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారి, చిత్తూరు వారిని సంప్రదించవలెను లేనిచో ఈ పాపను అనాథగా ప్రకటించి, ప్రభుత్వ షరతులు మరియు నియమాల ప్రకారం మరొకరికి దత్తత ఇవ్వబడుతుంది.

పేరు: డయానా
వయస్సు: 01 సంవత్సరం

సం/- జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారి, చిత్తూరు

Ro.No.13767/CL/Advt/1/1/2021-22, Dt: 26.07.2024

బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేయండి

- వ్యవసాయ, అనుబంధ రంగాల్లో నూతన ఆవిష్కరణలు అవసరం
- వ్యవసాయశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రాజశేఖర్

అమరావతి, ఆంధ్రప్రభ : రాష్ట్ర బడ్జెట్ 2024-25 అంచనాలకు అవసరమైన ప్రతిపాదనలు సిద్